ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 18 | జూన్ | 2025 | పేజీలు: 5



4

సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ



# జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద 150 గ్రామాల ఎంపిక

5

# ప్రజా ప్రభుత్వం పై తిరగబడ్డ పేద ప్రజలు

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అన్యాయం ఆగ్రహం
- రోడ్డు పై బైటాయించి ధర్నా- ఆందోళన
- వర్షాన్ని సైతం లెక్కచేయని పేదలు
- అర్ధరాత్రి వరకు రోడ్డు పైనే
- న్యాయం జరిగే వరకూ విశ్ర మించమని ఆందోళన
- రెండవ విడతలో ఇళ్ళు ఇస్తా మన్న ఎమ్మెల్యే
- రెండవ విడతపై నమ్మకం లేద ని అందులోనే అనర్హులను తొలగించి అర్హులకు ఇవ్వాలని డిమాండ్

2





## ట్రాఫిక్ చట్టాలపై అవగాహన తప్పనిసరి

### ఎస్.ఐ రాజశేఖర్

**మందమర్రి జూన్ 17 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ నియమాలను పాటించాలని మంగళవారం సింగరేణి పాఠశాల విద్యార్థులచే కోల్ బెల్ట్ రహదారి పై విన్నుతో కార్యక్రమం నిర్వహించారు పట్టణ ఎస్సై రాజశేఖర్. ట్రాఫిక్ పోలీసుల విధులు, రోడ్డు భద్రతలో నియమాలు, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, ఆటోలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్ల ఎదురయ్యే

..మిగతా 4లో

# చిన్నారులకు చదువుతోపాటు ఆటలు ఆడుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలి



4

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పిల్లల పార్క్ ప్రారంభం

రానున్న పంచాయితీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి

గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

డయల్ 100 సిబ్బంది గ్రామా లను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకోవాలి

# ప్రజా ప్రభుత్వం పై తిరగబడ్డ పేద ప్రజలు

**కడెం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అన్యాయంపై పేద ప్రజలు రోడ్డెక్కారు. ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తూ రోడ్డుపై బైఠాయించారు. అర్హులను విస్మరించి అనర్హులకు ఇల్లు మంజూరు చేశారంటూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అర్ధరాత్రి దాటిన రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి విశ్రమించేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా ఇళ్లు, భూమి, స్థలాలున్న ఆర్థికంగా ధనవంతులకు దరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని అర్హులను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఆర్హులకు స్థానిక నాయకులు అన్యా యం చేశారని మండిపడ్డారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకు ల వైఖరికి నిరసనగా ఆందోళన వ్యక్తంచేస్తూ రోడ్డుపైనే బైటా యించి ఆందోళన వ్యక్తం చేశా రు. అర్హులకు న్యాయం చేయా లని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కడెం మండలం లింగా పూర్ ప్రధాన రహదారిపై మం డుటెండలో సుమారుగా 12 గంటల పాటు ఇందిరమ్మ ఇళ్ల కోసం పేదలు బైఠాయించి ధ ర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, ఇం దిరమ్మ కమిటీ సభ్యులు అన ర్హుల నుండి పెద్ద ఎత్తున డబ్బు లు వసూలు చేసి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారని ఆరో పించారు. గ్రామంలో రి సర్వే నిర్వహించి , లిస్ట్ నుండి అన ర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇళ్లను కేటాయించాలని డి మాండ్ చేశారు. దీనికి స్పందిం చి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వచ్చి తమకు ఖచ్చితమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని, లేదంటే ఇందిర మ్మ ఇళ్లకు ముగ్గు వేసే సమ యంలో పెద్ద ఎత్తున ధర్నాకు సిద్ధమై, ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వా రికి అనుకూలంగా ఉన్నవారికే ఇళ్లను మంజూరు చేశారని, అ సలైన, ఆర్హులయిన పేదలకు అన్యాయం చేశారని బాధితు లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళన కారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెం డవ విడతలో అందరికీ ఇళ్ళు ఇస్తామని బరోసా ఇచ్చారు. అయినప్పటికీ ఈ హామీ ని ఏ మాత్రం పట్టించుకోకుండా లబ్ధి దారులు తమ ఆందోళన కొన సాగిస్తూనే మొదటి విడతలో అనర్హులు ఉన్నారని, వారిని ఈ విడతలో తొలగించి ఆర్హు లయిన పేదలను చేర్చి రెండవ విడతలో వారికి ఇవ్వాలని డి మాండ్ చేస్తూ వర్షంలో నే ధ ర్నాను కొనసాగించారు. మంగ ళవారం అర్ధరాత్రి వరకు వారి ధర్నాను కొనసాగించారు.



## ధర్నా చేస్తూ స్పృహ కోల్పోయిన మహిళలు

తమకు రావాల్సిన ఇందిరమ్మ ఇళ్లను వేరే వాళ్లకు కేటాయిం చారు అని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎండలో రోడ్డు పై బై టాయించి ధర్నా కు దిగిన మ హిళలలో ఇద్దరు మహిళలు స్పృహ కోల్పోయారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించా రు. ఇంకా ఆందోళన ఎక్కువ అయే సమయంలో ఎంపీఓ అ క్కడికి చేరుకుని వారి సమస్య ను ఎంపిడిఓ, కలెక్టర్ కు తెలి యజేసి న్యాయం జరిగేలా చూ స్తాం అని పలు మార్లు హామీ ఇచ్చారు, అయినా ఎంపీ ఓ హామీ లకు విసుగెత్తిన ప్రజలు అతని హామీని నమ్మకుండా, ఆందోళనను కొనసాగించారు.

## స్పందించని అధికారులు

కడెం మండలం లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ల బ్ధి దారులు, పేదలు రోడ్డు పై బైఠాయించి రాస్తా రోకో, ధర్నా నిర్వహించగా అర్ధరాత్రి కావస్తు న్న మండల ఎంపిడివో, జిల్లా అధికారులు మాత్రం స్పందించ లేదు. ధర్నా దగ్గరకు చేరుకున్న పోలీసులు సైతం ఎంపిడిఓ కి ఫోన్ చేసినా తను ఫోన్ లిఫ్ట్ చే యలేదు. ఇందిరమ్మ ఇళ్ల అన ర్హుల ఎంపికలో అధికారుల పా త్ర ఉందేమోనని లబ్ధిదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నా రు. కలెక్టర్ , ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేసే వరకు ప్రతి రో జు ధర్నా చేస్తూనే ఉంటామని అన్నారు.

### అనర్హులను తొలగించే వరకు ఆందోళన



అనర్హులను తొలగించి అర్హు లను చేర్చే వరకు లింగాపూర్ గ్రామంలో తదుపరి కార్యాచర ణను నిలిపివేసి ఆందోళన కొన సాగించాలని, ఇప్పటివరకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ నుండి ఇళ్ల ప త్రాలను వెనక్కి తీసుకుని , ఈ విషయంలో కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపి ఆ జాబితాను రద్దు చేసి మరో మారు జాబి తా సిద్ధం చేసి అర్హులకు ఇంది రమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

**వేముల రాజవ్వ**

---

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

## అన్నదాతల్లో హర్షం



**ఆదిలాబాద్ బ్యూరో,జూన్ 17 (ప్రజాజ్యోతి):** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసట గా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన అదిలాబాద్ జిల్లా లోని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలం – 2025 సీజన్‌కు సంబంధించి పంట పె ట్టుబడి సాయం క్రింద రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్య వసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేశారని అన్నా రు. ఈ వివరాలకు అనుగుణంగా పెట్టుబడి సాయం కింద మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 84, 991 మంది రైతులకు 93.51 కోట్లు వారి ఖాతాలో జమచే యడం జరిగిందన్నారు. మొ త్తంగా జిల్లాలో 1,68,238 మంది రైతులు 342.30 కోట్లు విడుదల చేశారు. కొత్తగా ప ట్టాలు పొందినవారు వారి బ్యాంక్ ఖాతా వివరాలు సం భందిత వ్యవసాయ విస్తరణా ధికారికి ఈ నెల 20 వ తేదీ లో గా సమర్పించాలని ఆన్నారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కిం ద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవ సాయ ఉత్పాదకతను పెంపొం దించేందుకు రైతు భరోసా ఉప యుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

# బాధితుని కారును అక్రమంగా తాకట్టు పెట్టి డబ్బు అప్పు తెచ్చుకున్న నిందితుడి అరెస్ట్, రిమాండ్




ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17 (ప్రజాజ్యోతి):** కారును అక్రమంగా తాకట్టు పెట్టి డబ్బులు అప్పు తెచ్చుకొని మోసం చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐపీ సునీల్ కుమార్ తెలి పారు. బాధితుడికి అప్పుఇచ్చి తీర్చిన తర్వాత కూడా తాకట్టు పెట్టిన కారును తిరిగి ఇవ్వకుండా ఉన్న నిందితుడు ఉమ్మడి వార్ రామ్ కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ట్లు చెప్పారు. బాధితుడు మం చాల మోహన్ రెడ్డి ఆదిలాబా ద్ పట్టణంలోని టీచర్స్ కాలనీ కి చెందిన వ్యక్తి ముమ్మడివార్ కృష్ణ వద్ద 90 వేల రూపాయల నగదును అప్పుగా తీసుకొని, తన కారును కృష్ణకు హామీగా అప్పగించడం జరిగింది. ఐదు నెలల తర్వాత మంచాల మో హన్ రెడ్డి తీసుకున్న అప్పుకు వడ్డీతో సహా 1,50,000 తిరిగి చెల్లించడంతో కారును తిరిగి అందిం చాలని తెలపడంతో, ని రాకరించి, కారును అందించక పోవడంతోఅదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో సంప్ర దించగా వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్ క్రైమ్ నెంబర్ 206/ 25 తో కేసు నమోదు చేయడం జరిగిందని, అతనిపై 420, 406 ఐపిసి కింద కేసు నమోదు చేసి విచారణ జరపగా, నిందితులు ముమ్మడివార్ కృష్ణ అతని తమ్ముడు ముమ్మ డివార్ రామ్ కుమార్ అనే వారు మోహన్ రెడ్డి కారును మ హారాష్ట్రలోని పూసద్ వద్దమూ డున్నర లక్షలకు డబ్బును తీ సుకొని కారును తాకట్టు పెట్టిన ట్టు విచారణలో తేలగా మంగ ళవారం ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ పోలీస్ సిబ్బంది కారును తిరిగి స్వాధీనం చేసుకొని కోర్టు లో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ముమ్మడి వార్ రామ్ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని, ఇతనిపై ఇదివరకే ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపా రు. వీరిద్దరూ ఒక హత్య కేసు నందు నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. ఇతనిని రిమాండ్ కు పంపగా 14 రోజుల జ్యూడి షియల్ రిమాండ్ కేటాయించ డం జరిగిందని తెలిపారు. పట్ట ణంలో జిల్లాలో మరే ఇతర ప్రజలు నిందితులచే బాధింప బడ్డవారు జిల్లా పోలీసు యం త్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

---

# కలెక్టర్‌ను కలిసిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి జిల్లా కార్యదర్శి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే ని బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సాంబశివరావు ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి మాడావి శివప్రసాద్ కలిసి ఏజెన్సీ మండలాలలో పిల్లల చదువుపై క్లుప్తంగా చర్చించడం జరిగింది ముఖ్యంగా ఆదివాసీల పిల్లలందరూ బడిలోనే ఉండాలి అంటే కమ్యూనిటీ పాత్ర ఏ విధంగా ఉండాలి దీనిపై చర్చించడం జరిగింది పిల్లలందరూ బడిలోనే ఉండాలి బడికి వెళ్ళాలి అంటే సమాజంలో ప్రతి పౌరుని బాధ్యత అని సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యంగా కే రా మేరి జై నూర్ సిర్పూర్ లింగాపూర్ తీర్యానీ మండలాల్లో ఎక్కువగా ప్రజలను రాజకీయ నాయకులకు మహిళా సంఘాలు యువజన సంఘాలు ప్రజాప్రతినిధులతో సమావేశాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### తాసిల్దార్ సుజాత

**ఖానాపూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** రైతాంగం భూ సమస్యలు పరిష్కరించడానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ తాసిల్దార్ సుజాత అన్నారు. మంగళవారం మండలంలోని బావపూర్ (కే )గ్రామంలో సదస్సులో పాల్గొని ఆర్జీలను స్వీకరించారు సాదా బైనామా కొనుగోలు పట్టే దార్ పాస్ పుస్తకాల్లో తప్పుడు పేర్లు పాస్ పుస్తకాల్లో పూర్తి భూములు చేర్చకపోవడం పట్ల పలువురు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ప్రతి రైతుకు పారదర్శకంగా సమాధానాలు ఇస్తూ వారి సమస్యకు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని సుజాత తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్ఐ సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది రజిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డీవో

### భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలి



**బజార్ హత్నూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పిప్పిరి గ్రామంలో రైతు వేదికలో నిర్వహిస్తున్న భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించరు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ. గ్రామంలో భూ భారతి సమస్యలపై రైతులు వారికి ఉన్న ప్రతీ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించాలని, తహసీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యేవాటిని ఇక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. మా పరిధిలో పరిష్కారం కానీ వాటికీ పై అధికారులకి నివేదించి వారి ఆదేశాల మేరకు సమస్యలు తెరుస్తామన్నారు. వరాసతు, సాధాబైనామా, భూ పంపకాలు, వారసుల పట్టాలు, భుదాన్, సీలింగ్ తదితర మొదలయినా వాటికీ సంబంధం గల సమస్యలు, రైతుల చేళ్లకు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఈ రోజు కొనసాగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పలువురు రైతులు నుండి (35) దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్, డిటీ పవార్ హీరాలాల్, ఆర్ఐలు నూర్ సింగ్, రెవిన్యూ సిబ్బంది స్రవంతి, రమేష్. జూనియర్ అసిస్టెంట్ సంజీవ్ కుమార్ ఆశాతాయి గౌతమ్, చైర్మన్,. రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్రాలు సృష్టించి భూములను కబ్జా చేస్తే ఖబర్దార్

- మావల పోలీస్ స్టేషన్‌లో నకిలీ పత్రాలు సృష్టించి, భూమి కబ్జాకు పాల్పడిన ముఠాలోని ప్రధాన నిందితుడు షేక్ అర్బాజ్ అరెస్ట్
- ఐదుగురిపై కేసు నమోదు, ప్రధాన నిందితుడు అరెస్ట్
- గత సంవత్సరం నుండి పరారీలో ఉన్న నిందితులు
- ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17 (ప్రజాజ్యోతి):** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్రాలు సృష్టించి, భూ మి కబ్జా కు పాల్పడిన ప్రధాన నిందితులను అరెస్ట్ చేసినట్లు అదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నకిలీ పత్రా లు సృష్టించి భూమి కబ్జాకు పాల్పడిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పే ర్కొన్నారు. ఇందులో ప్రధాన నిందితుడి ని అరెస్టు చేసి రి మాండ్ కు తరలించినట్లు ఆయన చెప్పారు. గత సంవ త్సరం నుండి నిందితులు పరా రీలో ఉన్నారని ఆయన పేర్కొ న్నారు. నకిలీ పత్రాలు సృష్టిం చి భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**వివరాలు ఇలా ఉన్నాయి:**

1970 సంవత్సరంలో రాష్ట్ర ప్ర భుత్వం కైలాస్ నగర్‌లో 20 ఎకరాల స్థలాన్ని నాన్ గెజిటెడ్ అధికారులకు సొసైటీకి కేటా యించడం జరిగింది. ఈ సొసై టీ 1977 సంవత్సరంలో కైలా ష్ నగర్ లో 225 ప్లాట్ లు గా విభజించి సభ్యులకు కేటా యించింది. అందులో 8 ప్లాట్ల ను సొసైటీ సభ్యులు ప్రాంత అ భివృద్ధి పార్కు కు, యుటిలిటీ స్ కి సంబంధించి వదిలీ వేయ డం జరిగింది. ఈ వదిలివేసిన ఎనిమిది ప్లాట్ లలోని రెండు ప్లాట్లను ఎలాగైనా కబ్జా చేయా లని దురుద్దేశంతో ఆదిలాబాద్ పట్టణంలోని నకిలీ పత్రాలు సృష్టించిన నేరస్తుల ముఠా దా నిని కబ్జా చేయాలని, నకిలీ ప త్రాలను సృష్టించారు.

**నేరస్తుల ముఠా వివరాలు**

1) షేక్ అర్బజ్ S/O షేక్ అక్బర్, (అరెస్ట్ రిమాండ్)
2) షేక్ సమీ
3) సయ్యద్ ఇమ్రాన్
4) పర్వీన్ బేగం
5) షేక్ నూర్జహాన్‌లు కలిసి రెండు ప్లాట్లను కొట్టే యాలని పన్నాగం చేశారు. ఈ ఐదుగురిలో కీలక సూత్రధారి ముఖ్యుడు షేక్ అర్బజ్ మంగ ళవారం స్థానిక దస్నాపూర్ వ ద్ద మావల ఎస్సై ముజాహిద్ పట్టుకోవడం జరిగిందని తెలి పారు. ఈ సందర్భంగా ఈ వివ రాలను తెలియజేస్తూ షేక్ అ ర్బస్ 2002 సంవత్సరంలో సొ సైటీలోని రెండు ప్లాట్లు (4,5 నెంబర్లు కలిగినవి ) ఎలాగైనా కొట్టేయాలనే దురుద్దేశంతో న కిలీ గా ఎమ్మార్వో కేటాయించ డం జరిగిందని పత్రాలను సృ ష్టించాడు. ఈ సృష్టించిన పత్రా లు ఆధారంగా మున్సిపాలిటీ నుండి హౌస్ నెంబర్లను తీసు కొని వాటికి ఓపెన్ ప్లాట్ టాక్స్ చెల్లిస్తూ ఉన్నారు. మొదట స య్యద్ షమీ, పర్వీన్ బేగంల పై రెండు ప్లాట్లకు సంబంధించి న నకిలీ పత్రాలను సృష్టించి వాటిని మొదటగానే తన ము ఠా సభ్యులైన సయ్యద్ ఇమ్రాన్ షేక్ నూర్జహాన్ లపై సెల్ డిడ్ రి జిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ ఘటనపై 2024 సంవత్సరంలో కమిటీ సొసైటీ సభ్యులైన లోక ప్రవీణ్ రెడ్డి ఫి ర్యాదు మేరకు మావల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 275/ 24 తో కేసు నమోదు చేయగా నిందితులపై 447, 341, 420, 468,471, 467, 129 (%ఎ) r/w 34 ఐపిసి కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. ఇదివరకే ఈ ప్రధాన నింది తుడిపై పలు పట్టణంలో వివిధ కేసులు నమోదయినట్లు తెలి పారు. నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేయాలని, ఉద్దేశం కలవారిని జిల్లా పోలీ సులు కఠిన చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు. నకిలీ పత్రాలు సృష్టించి ము న్సిపాలిటీ ద్వారా అక్రమంగా హౌస్ నెంబర్ ను తీసుకొని రి జిస్ట్రేషన్ చేసుకుంటే పూర్తి హ క్కులు లభించాయని, ప్రతి ఒ క్కరికి ఖచ్చితంగా లింక్ డాక్యు మెంట్లు ఉండాలని తెలిపారు. భూమి వారికి ఎలా కేటాయిం చబడింది దానికి సంబంధిం చిన లింకు డాక్యుమెంట్లు, ప్ర భుత్వ భూమా, గిఫ్ట్ భూమా, అనేది వివరాలు పూర్తిగా ఉన్న వారికి భూమి యొక్క అధికా రాలు ఉంటాయని తెలిపారు. అక్రమ పత్రాలు సృష్టించే వారి పై కఠిన చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు. అదేవిధంగా సోమవారం రూ రల్ పోలీస్ స్టేషన్ లో గొడ్డల శ్రీనివాస్ అనే వ్యక్తి నకిలీ ప త్రాలను సృష్టించి భూ ఆక్రమ ణలు చేస్తూ అదే విధంగా సర్వే నెంబర్ 68 నందు స్థలాలు ఆక్ర మణ, భూ ఆక్రమణలు చేస్తూ ఉండడంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# రేపే సంతాన గోపాలకృష్ణ యాగం



### సంతానాన్ని ప్రసాదించే సంతానేష్టి యాగ నిర్వాహకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో గల స్థానిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ,శివ పంచాయతన సమేత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం ,సాకెర గ్రామంలో సంతానార్థంగా శ్రీ సంతాన గోపాలకృష్ణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు యాగ నిర్వాహకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భక్తుల కోరిక మేరకు రేపు శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ,శివ పంచాయతన సమేత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం ,సాకెర గ్రామంలో ఈ యాగం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. సంతాన గోపాలకృష్ణుడు జన్మించిన తిథి అష్టమీ తిథి సందర్భంగా సంతాన గోపాల యాగం ( పుత్రేష్టి యాగం ) జరుపుతున్నామని సూచించారు. అయితే పూర్వం ఎందరో ఈ సంతాన గోపాల యాగం ( పుత్రేష్టి యాగం ) చేసి సంతానం పొందిన ఘట్టాలు ఎన్నో ఉన్నాయని. ఈ యాగం వల్ల సంతానానికి అడ్డువచ్చే పీడలు ,అడ్డంకులు ,దుష్ట ప్రభావాలు దూరమై ఆ సంతాన గోపాలకృష్ణ అనుగ్రహంతో తప్పకుండ సంతానం కలుగుతుందని ఇది పెద్దల వాక్కు అని ఆయన వివరించారు. ముఖ్యంగా సంతాన ప్రాప్తి మరియు వంశాంకుర ( మగ సంతానం ) కోరకు ఈ యాగం సత్ఫలితాన్ని కలుగచేస్తుందని, కావున సత్సంతానం కావాలనే వారు ఈ యాగంలో పాల్గొని సంతాన గోపాలుని యాగ ప్రసాదం ( పాయసం ) స్వీకరించి పరమాత్ముని కృపకు పాత్రులు కావాలని ఆచార్య కళ్యాణ్ కోరారు. ఈ యాగంలో కొరుట్లకు చెందిన ప్రముఖ శ్రీ గోదా సమేత రుక్మిణి ,సత్యభామ సహిత వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధానార్చకులు శ్రీమాన్ సేనాపతి ప్రవీణ్ కుమారా చార్యులు పర్యవేక్షణలో సేనాపతి ఆచార్య కృష్ణచంద్రుల వైదిక నిర్వహణలో జరుగుతుందని ,యాగ ఋత్వికులుగా కట్టె కళ్యాణ్ వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యాగ కార్యక్రమానికి ఆలయ యాజమాన్యం ఆమెడ కిషన్ తదితరులు సహాయసహకారాలు అందిస్తున్నారని ఆచార్య కళ్యాణ్ తెలియచేశారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే దంపతులు



**ఖానాపూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** జైనూర్ మండలంలోని డబోలి గ్రామానికి చెందిన మెస్రం జంగు టీచర్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సతీమణి దృపత ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలసి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి 2 సంవత్సరాల కారాగార శిక్ష

### 2 వేల జరిమానా: ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి 2 సంవత్సరాల కరాగార శిక్ష 2 వేల జరిమానా విధించినట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల తెలిపారు. విద్యుత్ షాక్ వల్ల జంతువులతోపాటు మనుషులు చనిపోతారని తెలిసి తన పంట చేలును రక్షించు కోవడానికి నీలాగే పేటకు చెందిన దేగావత్ శంకర్ విద్యుత్ కనెక్షన్ జియా వైర్ చుట్టి దానికి కరెంట్ సప్లై ఇవ్వడం వల్ల ముధోల్‌కు చెందిన బంకోల్ల భూమేష్ మొక్కజొన్న చేను రక్షణ వైరు కాలికి తగిలి కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు అప్పుడు నమోదైన కేసు సాక్షాలను పరిశీలించిన పిదప మంగళవారం ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ కోర్ట్ నిర్మల్ జడ్జి శ్రీవాణి నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష 2రూపాయల జరిమానా విధించడం జరిగిందని వివరించారు. సమాజంలో నేరం చేసిన వాళ్ళు శిక్షల నుంచి తప్పించుకొలేరని ఎస్పీ తెలిపారు. నిర్మల్ పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసు కుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారన్నారు నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు విచారణ అధికారులు, ఇన్స్పెక్టర్లు ఎల్.జీవన్ రెడ్డి(ప్రస్తుతం డీఎస్పీ)బి. శ్రీనివాస్, ఎస్.ఐ. వి.అనూష డ్యూటీ ఆఫీసర్స్ ఏఎస్ఐ డల్లు సింగ్, ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ పోలీస్ కానిస్టేబుల్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## నిషేధిత గడ్డి మందు రవాణా చేస్తూ పట్టుబడ్డ యువకుని పై కేసు



### మహారాష్ట్ర నుండి అక్రమంగా తీసుకు వస్తున్న యువకుడు
### గ్లైఫోసేట్ నిషేధిత గడ్డి మందు 30 బాటిల్లు స్వాధీనం
### ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17 (ప్రజాజ్యోతి):** రవాణా చేస్తూ పట్టుబడ్డ యు వ కుని పై కేసు నమోదు చేసి నట్లు ఏ ఎస్పి కాజల్ సింగ్ తెలిపారు. నిషేధిత గడ్డి మందు ను మహారాష్ట్ర నుండి ఓ యు వకుడు అక్రమంగా తీసుకువ స్తుండగా తనిఖీ చేయగా గ్లైపో సిట్ నిషేధిత గడ్డి మందు 30 బాటిల్ లు లభించాయని, వా టిని స్వాదీనం చేసుకుని గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు చేసి విచారణ జ రుపుతున్నట్లు ఆమె పేర్కొన్నా రు. మంగళవారం గుడిహత్నూ ర్ పోలీసులు ముత్నూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు ని ర్వహిస్తుండగా సభల గంగాధ ర్, సిరికొండ కు చెందిన వ్యక్తి మహారాష్ట్ర బోధిడీ నుండి నిషే ధిత గడ్డి మందు గ్లైఫోసేట్ 30 రౌండప్ బాటిల్లను అక్రమంగా రవాణా చేయగా పట్టుబడడం జరిగిందని ఉట్నూర్ ఏఎస్పి కా జల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ నిషేధిత గడ్డి మందు వల్ల ప్రజలకు భయానక వ్యాధులు వచ్చే అవ కాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం దీనిని తెలంగాణలో నిషేధిం చడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనా లు, నిషేధిత మందులను అ మ్మిన వారిపై కఠిన చర్యలు తీ సుకోబడతాయని హెచ్చరిం చారు. ఇతనిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసి విచారణ చేపట్టడం జరు గుతుందని తెలిపారు. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ భయానక మైనటువంటి వ్యాధులను సృ ష్టించగల క్యాన్సర్ లాంటి వా టివి ఈ నిషేధిత మందులను వాడడం వల్ల వచ్చే అవకాశం ఉన్నందున వాటిని వాడవద్దని ప్రజలకు సూచించారు.

# చిన్నారులకు చదువుతోపాటు ఆటలు ఆడుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17 (ప్రజాజ్యోతి):** చిన్నారులకు చదువుతోపాటు వ్యాయామం నిర్వహిస్తూ ఆట లు ఆడుతూ ఆరోగ్యం పట్లశ్రద్ధ వహిస్తూ ఉండాలని జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజే శారు. మంగళవారం స్థానిక గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో పిల్లల పార్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి పూజా కార్య క్రమాలు నిర్వహించి, చిన్నారు లతో రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. దగ్గరలో ఉన్న పిల్ల లందరూ చిన్నారుల పార్క్ ను వినియోగించుకొని వ్యాయ మం చేస్తూ ఆటలు ఆడుతూ చదువుపై దృష్టి సారిస్తూ వారి బంగారు భవితను ఉన్నత ల క్ష్యాలను ఏర్పాటు చేసుకొని సాధించాలని కోరారు. అదే విధంగా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి జిల్లా ఎ స్పీ సిబ్బందితో మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల కు సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామ స్థాయిలో సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకుని విపిఓ వి ధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల లో ఎలాంటి సమస్యలు తలెత్తి న తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్ష ణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ కూ డదని తెలిపారు. పోలీస్ స్టేష న్ లో రిసెప్షన్, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరి శుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వ హించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారు ల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ త్వరితగతిన ఫిర్యాదు దా రుల సమస్యలను పరిష్కరిం చే విధంగా సిబ్బందిని కేటా యించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధం గా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉండే రికార్డులను ఎ ప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని, ఎలాంటి పెండెన్సీ లే కుండా చూడాల న్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలిం చడం జరుగు తుందని, ఎలాంటి నిర్లక్ష్యం వహించ కుండా బాధ్య తాయుతంగా రికార్డుల నిర్వా హణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసుల లోలైన సంబం ధిత స్టేషన్ అధికారికి సమా చారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్య వహరించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలి కంగా పెండింగ్ లో ఉన్న కేసుల ను పూర్తి చేయాలని సూచిం చారు. డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సంద ర్శిస్తూ పోలీసులు తమ కోసం విధులు నిర్వహిస్తుంటారని, పోలీసు మీకోసం కార్యక్రమా లు ఏర్పాటు చేసి ఎలాంటి అ త్యవసర సమయంలో నైన డ యల్ 100 ను సంప్రదించాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఎఎస్పి కాజ ల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సీఐ కె రాజు, పిఎస్సై మధు కృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ



**మందమర్రి జూన్ 17 (ప్రజాజ్యోతి):** మందమర్రి సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణికని 50 సంవత్సరాల సేవా పథం పురస్కరించుకొని మంగళవారం మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాల యం వేదికగా సమావేశం నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ లో థీమ్ సాంగ్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ హాజరై సింగరేణి విద్యా సంస్థలను ప్రతిబింబించే, విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రతిఫలించే థీమ్ సాంగ్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్, ప్రధానో పాధ్యాయులు జె.పురుషోత్తం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగు పాటు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** పిడుగుపాటు బాధిత కుటుంబాల్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం అందించారు. గాదిగూడ మండలంలోని పిప్పిరి గ్రామంలో ఇటీవల పిడుగు పాటుతో మృతి చెందిన పెందుర్ మాధవ్ రావు, సిడం రాంబాయి, మంగం భీంబాయి, పెందుర్ సుజాతల కుటుంబ సభ్యులను శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతొ పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా ప్రతి కుటుంబానికి 5 వేల రూపాయల చొప్పున మె-ంత్తం 20 వేల రూపాయల సహాయాన్ని అందిం చారు. పిడుగు పాటుతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతిచెందిన కుటుంబాలకు ట్రైబల్ వెల్ఫేర్ స్కీం పథకం కింద 25 వేలు, నేషనల్ ఫ్యామిలీ స్కీం పథకం కింద 25 వేలు, విపత్తు స్కిం కింద 6 లక్షలు, రైతు భీమా పథకం త్వరగా అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. బేల మండలంలో మృతి చెందిన కుటుంబాలను సైతం ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు పంట పొలాలలో వెళ్లకూడదని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం పిడుగు పాటు నుండి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చట్టాలపై అవగాహన తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి...

ప్రమాదాల గురించి విద్యార్థులకు ఎస్సై వివరించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు విద్యార్థుల చేత పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ వాహనాలు వేగంగా నడపడం, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా చర్యలు ఉంటాయి అని అన్నారు. అధికారుల ఆదేశాలతో ప్రతి నెల పోలీసుల అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తామని విద్యార్థి దశలో పిల్లలకు సంపూర్ణ అవగాహన కల్పించడమే లక్ష్యం అని అన్నారు.



# జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద

# 150 గ్రామాల ఎంపిక





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియా న్ పథకం కింద150 గ్రాములు ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగ ళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పంచాయతీ అడ్వాన్స్ ఇం డెక్స్ఎస్.ఎస్.జి-2025 పిఎం జన్ మాన్, డి ఎజెజియుఏ ఈజిఎస్ కింద అజోల్లా సాగు, ఇందిరమ్మ ఇళ్లు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఎం జన్మన్ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సద స్సులు ఈ నెల 15వ తేదీ నుండి 30 వ తేదీ వరకు నిర్వ హించడం జరుగుతున్నదని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అ భియాన్ పథకం కింద ఆదిలా బాద్ జిల్లాలో 150 గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ సదస్సుల ద్వారా గి రిజనులకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సదుపాయాలు ఆరోగ్యం, విద్య, నివాసం, విద్యుత్, మంచినీరు, రోడ్లు తది తర రంగాల్లో అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అం దుకు సంభందిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆ న్నారు. ధర్తి ఆభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్" కా ర్యక్రమం యొక్క భాగంగా ఆది లాబాద్ జిల్లాలోని 15 గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించబడు తున్నాయని, ఈ సమావేశాలలో వివిధ రకా ల దరఖాస్తులను పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్క రించి చర్యలు చేపట్టడం జరు గుతుందని ఈ పథకం ప్రధాన లక్ష్యం ఎంపిక చేయబడిన గ్రా మాల్లో అన్ని రకాల వసతుల ను సమగ్రంగా మెరుగు పరచ డం ఆన్నారు. అజోల్లా సాగు అనేది నీటిలో పెరిగే చిన్న ఫెర్న్ అయిన అజోల్లాను పెంచే ప్రక్రి య. ఇది పశువులు, కోళ్ళకు మంచి దాణా వరి పొలాలకు జీవ ఎరువుగా ఉపయోగ ప డుతుందని దీనికి సంబంధించి అన్ని చర్యలు చేపట్టాలని ఆన్నారు.

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు, వెరిఫికేషన్, గ్రౌండింగ్ ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు ఇవ్వడం జరిగిందని, బేస్మెంట్ లెవెల్ అయిన వాటికి దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, జూన్ 30 వరకు జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎలాంటి జాప్యం లేకుండా సమయానుకూలంగా విధులు నిర్వహించి, లక్ష్యాలను సాధించాలని సూచించారు. అమ-రవీరులకు , ఇతర లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేగంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని , మేస్త్రీలు సరిగా పనిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.



**మొదటి విడతలో**

మంజూరు అయినవి -2132
మార్కుటౌట్ చేసినవి -1368
బేసెమెట్ లెవెల్ -631
రూఫ్ లెవెల్ -69
ఆర్సీ -2
మొత్తం -702

**2వ విడతలో**

మంజూరు అయినవి -6955
మార్కుటౌట్ చేసినవి -2298
బేసెమెట్ లెవెల్ -21
రూఫ్ లెవెల్ -0
ఆర్సీ -0
మొత్తం -21

**1, 2 విడతల్లో మంజూరు అయినవి -9087**

మార్కుటౌట్ చేసినవి -3666
బేసెమెట్ లెవెల్ -652
రూఫ్ లెవెల్ -69
ఆర్సీ -2
మొత్తం -723

**ఎస్ఎస్జీ 2025 :**

"స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025" (Swachh Survekshan Grameen 2025) యొక్క గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి పరిశుభ్రతను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఒక సర్వే లో భాగంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తాగునీరు పారిశుద్ధ్య విభాగం (డీడీడబ్ల్యుఎస్) ద్వారా సర్వే నిర్వహించాలని ఈ సర్వే యొక్క ప్రస్తుత సంవత్సరం. 2025 సంవత్సరంలో ఈ సర్వే నిర్వహించబడుతుందన్నారు.

**లక్ష్యం:**

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య స్థితిని అంచనా వేయడం పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగుపరచడం ఈ సర్వే యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సర్వే ద్వారా ప్రజలలో పరిశు భ్రత పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయడం వంటివి జరుగుతాయన్నారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ (పీఏఐ) గ్రామ పంచాయతీల పనితీరును అంచనా వేయడానికి గ్రామీణాభివృద్ధి, సుపరిపాలన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీల పురోగతిపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డిఓ వినోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు , మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అజోల్లా సాగులో ముఖ్యమైన అంశాలు



**సరైన ప్రదేశం:**

అజోల్లా పెరగడానికి నీడ సూర్యరశ్మి అవసరం, కాబట్టి 30-50% సూర్యరశ్మి వచ్చే ప్రదేశం అనుకూలం.

**నీటి మట్టం:**

నీటి మట్టం కనీసం 5 అంగుళాలు ఉండేలా చూసుకోవాలి.

**ఉష్ణోగ్రత:**

20-35 డిగ్రీల ఉష్ణోగ్రత పరిధిలో అజోల్లా బాగా పెరుగుతుంది.

**పీహెచ్ స్థాయి:**

నీటి పీహెచ్ స్థాయి 5 నుండి 7 మధ్య ఉండాలి.

**ఆరోగ్యకరమైన అజోల్లా:**

తెగుళ్ల బారిన పడకుండా ఉండటానికి 2 గ్రాముల కార్బోఫ్యూరాన్ కలిపి తాజా అజోల్లా విత్తనాలను సిద్ధం చేయాలి.

**అజోల్లాను నీటిపై వేయడం:**

సిద్ధం చేసిన అజోల్లా విత్తనాలను నీటి ఉపరితలంపై చల్లాలి.

**నీటి మట్టం నిర్వహణ:**

ప్రతిరోజూ నీటిని పోస్తూ నీటి మట్టాన్ని నిర్వహించాలి.

**పంట కోత:**

దాదాపు 2 వారాలలో అజోల్లా నీటి ఉపరితలంపై ఒక చాపలాగా ఏర్పడుతుంది.

**అజోల్లా ఉపయోగాలు:**

**పశువుల దాణా:**

అజోల్లాలో అధిక ప్రోటీన్ శాతం ఉండటం వలన పశువులు మరియు కోళ్ళకు మంచి దాణాగా ఉపయోగపడుతుంది.

**జీవ ఎరువు:**

వరి పొలాలలో కలుపు మొక్కలను అరికట్టడానికి మరియు పంట దిగుబడిని పెంచడానికి జీవ ఎరువుగా ఉపయోగపడుతుంది.

**మట్టిని మెరుగుపరచడం:**

అజోల్లా మట్టి యొక్క భౌతిక, రసాయన మరియు జీవ లక్షణాలను మెరుగుపరుస్తుంది, సేంద్రియ పదార్థాన్ని పెంచుతుంది.

**నీటిని శుద్ధి చేయడం:**

అజోల్లా నీటిలో ఉన్న నత్రజనిని గ్రహించి నీటిని శుద్ధి చేస్తుంది.

**ఆహారంగా:**

అజోల్లాను సూప్లు, బర్గర్లు, పాన్కేక్లు వంటి ఆహార పదార్థాల తయారీలో కూడా ఉపయోగిస్తారు.

**అజోల్లా సాగుకు సంబంధించిన సూచనలు:**

అజోల్లా సాగుకు తక్కువ స్థలం మరియు తక్కువ నిర్వహణ అవసరం. భారతదేశంలో, అజోల్లా సాగును ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అజోల్లాను పెంచడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలున్న దాణాను పొందవచ్చు. అజోల్లాను పెంచడం వలన పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది, ఎందుకంటే ఇది రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని అవగాహన కల్పించారు.